
# తెరలో తెర

చక్రి



"డాక్టర్!

బహుశా యీ ఉత్తరం మీ చేతుల్లో పడే సమయానికి పరిమళాలగుబాళింపులో పన్నీటి జల్లుల్లో ప్రసూన సువాసనల సయ్యాటల్లో సర్వస్వం మరిచి మత్తెక్కి మైమరచి విహరించి వుంటారనుకుంటాను. అవును మరి పగలంతా హాస్పిటల్లో రోగుల మధ్య వాసనల్లోనూ, మందుల గదిలో మురిగిపోయిన కోడిగుడ్డు మురికికంపులోనూ గడిపినతర్వాత స్వేచ్ఛగా సెంటువాసనల మధ్య రాత్రంతా గడపకపోతే ఎలా? అయ్యో! లేకపోతే మీ పురుషత్వానికే నగుబాటు కదా! అది కాకపోతే ప్రసూన లాంటి పడతులు మిమ్మల్ని మరోలా భావిస్తారని భయం కదా? ఎందుకండీ యీ తెరలమాటున భాగోతాలు? ఎంతమందిని మీ కఠిన హృదయానికి బలిచేస్తారు?... ఈ పాటికి మీరు బహుశా మరిచిపోయే వుంటారు డాక్టర్. ఆనాటి ఆ నికృష్ట జీవితాన్ని? మీకు జ్ఞాపకముందా డాక్టర్? ఆ రాత్రి పతిభిక్ష పెట్టమని ఆవేదన ఆలాపాలంలో ఒంటరిగా మీ గుమ్మం దగ్గర ఆక్రోశించిన అభాగిని? మీ దృష్టిలో మసిపోయారా డాక్టర్ ఆనాటి నా హృదయ విదారకమైన కథనం! అవును! అప్పుడే మరచి పోయి వుంటారు! ఇలాంటి సంఘటనలు ప్రొద్దు తిరిగితే మీరు మరవలేకపోతే మీరెలా జీవిస్తారని?"

— చేతిలోని ఆరు పేజీల ఉత్తరం రెపరెపా ఫాన్ గాలికి కొట్టుకుంటూ వుంది. డాక్టర్ సుధాకరానికి ముచ్చెమటలు పోస్తున్నాయ్. చేతులు గజగజా వణుకుతున్నాయ్. హాస్పిటల్లోని రోగులు యింకా బెంచీలమీద అతని పిలుపుకోసం ఆత్రంగా చూస్తున్నారు. డాక్టర్ సుధాకరం మతి భ్రమించిన వాడిలా వెర్రి చూపుల్తో ఉత్తరంలోని ఆఖరి పేరానే గమనిస్తున్నాడు. అతని తీక్ష్ణమైన కళ్ళు కళ్ళజోడులోంచి కూడా రెండవ పేరాలోని మొదటి అక్షరాన్నే చదవలేకపోతున్నాయ్! హృదయం దడ దడ కొట్టుకుంటూ వున్నది. ముఖాన్నా పరించిన స్వేదాన్ని తుడుచుకోవాలన్న ధ్యాస కూడా లేదు.

"ప్రసూన — ప్రసూన! ప్రసూన విషయం ఈ ఉత్తరాన్ని వ్రాసిన వారికెలా తెలిసిపోయింది?" ఇదేదో బ్లాక్ మెయిలింగ్ ఉత్తరంలాగా కనిపించింది డాక్టర్ సుధాకరానికి.

"ఎవరు వ్రాశారీ ఉత్తరాన్ని?" స్వగతంలో రెండుసార్లు ప్రశ్నించుకున్నాడు. ఉత్తరాన్ని అటూ యిటూ చూడటానికే భయం నిలువెల్లా ఆవరించి అతడు వేసుకున్న ప్రశ్నలకు వెంటనే సమాధానం దొరకలేదు.

"ఎక్కడ్నుంచి వ్రాశారీ వుత్తరాన్ని? ఎక్కడ్నుంచి వచ్చిందీ ఉత్తరం?" అని ప్రశ్నించుకుంటూ లేచి నిల్చున్నాడు. టేబిల్‌కు అటు ప్రక్క డస్ట్‌బిన్‌లో చించి పారేసిన కవరు కోసం వెదికాడు. కవరును రెండుచేతులా నాలుగుసార్లు త్రిప్పి త్రిప్పి చూశాడు. పైన అడ్రస్ అచ్చు గుద్దినట్లు తిరిగి దిద్దిన కాపిటల్ లెటర్స్‌లో వ్రాసి వుంది. స్టాంపు మీద పోస్టల్ అడ్రస్‌ను గమనించాడు. అది మసిగా వుండి సరిగ్గా కనిపించలేదు. డ్రాయర్‌లోంచి మాగ్నిఫైయింగ్ గ్లాస్ అందుకొని దానితో ప్రయత్న పూర్వకంగా మైక్రోస్కోప్‌లోంచి స్లైడ్‌ను పరీక్షిస్తున్నట్టుగా రెండు క్షణాలు చూశాడు. గుంటూరు ముద్ర వేసి వుంది.

కరిగిపోయిన ధైర్యాన్ని తిరిగి పుంజు


## విజయవాడ మహిళలకు విజ్ఞప్తి

★ వివాహాది శుభకార్యములలో జరుపు విందు భోజనములకు, డిన్నరు పార్టీలకు స్పెషల్ బియ్యం నమ్మకమైన పాతవి మా వద్ద లభించును.

★ ఇంటివద్ద మహిళలు తమ అమూల్యమైన కాలమును వృధా పరచి ప్రతి రోజు బియ్యం బాగుచేసుకోవలసిన సమస్యగాని, శ్రమగాని లేకుండా వడ్లు, నూకలు, రాళ్ళు, మట్టిగడ్డలు వగైరా లేకుండా, మేము పరిశుభ్రముగా బాగుచేయించి సప్లయి చేయుచున్నాము

★ తమకు బియ్యం కావలసినప్పుడు 73704 వ నెంబరుకు ఫోన్ చేసిన వెంటనే విజయవాడ పరిసర ప్రాంతములలో ఎచ్చటికైననూ 10 నిమిషములలో ఆటో రిక్షాలో స్వల్పఛార్జీలతో హోమ్ డెలివరీ చేయబడును.

★ మా వద్ద కొన్న బియ్యం మీకు నచ్చక పోయినచో మా స్వంత ఖర్చులతో వాపస్ తీసుకొనబడును.

# శ్రీ విజయ రైస్ కంపెనీ,

## గవర్నరుపేట :: విజయవాడ-2.

SUVARNA

కున్నాడు. నిదానంగా కుర్చీలో కూర్చు... కవర్‌ను జాగ్రత్తగా డ్రాయర్లోకి నొక్కాడు. టేబిల్ మీది పేపర్ వెయిట్ క్రింది ఉత్తరాన్ని తీయబోయాడు. నిలువెల్లా కంపించి పోతున్నాడు! బాయ్ కాఫీ! తీసుకొచ్చి టేబిల్ మీద పెట్టాడు. కుర్చీమీది నాప్‌కిన్‌తో ముఖాన్ని గట్టిగా వత్తుకుంటూ కప్పులోని కాఫీని చేతిలోనికి తీసుకున్నాడు. కాఫీ కప్పు చేతిలో వణుకుతున్నట్టు భావన స్ఫురించింది. దాన్ని యథాలాపంగా సాసర్‌లో పెట్టేశాడు. నాప్‌కిన్‌ను కుర్చీకి వెనుక వేస్తూ టేబిల్ మీది సిగరెట్ తీసి ముట్టించాడు. గట్టిగా రెండుదమ్ములు పీల్చిన తర్వాత కోల్పోయిన బలం తిరిగివచ్చి నట్లయింది.

"బాబూ, డాకటేరు బాబూ! రచ్చించాల. పిల దానికి పాణాలమీదికి వచ్చినాది." గోలు గోలున యేడుస్తూ ఎవరో ముసలతను స్వింగ్ డోర్ తోసుకుంటూ బాయ్ చెప్తున్నా వినిపించుకోకుండా సరాసరి వచ్చి డాక్టర్ సుధాకరం కాళ్ళు పట్టుకున్నాడు. డాక్టర్ యిప్పుడు తనున్న స్థితిని తానే కాపాడుకోలేకపోతున్నాడు. అలాంటిది మరో ప్రాణిని యెలా రక్షిస్తానా అని ఆలోచిస్తున్నా డబ్బు కళ్ళకెదురుగా శివతాండవం చేస్తూ భ్రమింపజేసింది. —!

"లే! లే! ఏం కావాలి? ఏమైంది?" అంటూ ముక్తసరిగ్గా ప్రశ్నించి సాలోచనగా కాఫీ నందుకుని రెండు గుక్కలువేశాడు. ముసలతలని వెనగ్గా వుంగరాలు చుట్టుకు పోతున్న రంగమ్మను చూసి సూలు మీద కూర్చోమని చెప్తున్నట్టు సంజ్ఞచేసాడు. ఆమె కూర్చుంది ముడుచుకుని.

డాక్టర్ సుధాకరం కప్పులోని కాఫీనిసాంతం తాగేసి సిగరెట్‌ను ఆష్‌ట్రేలో వుంచుతూ రంగమ్మను పరీక్షగా చూసాడు. పదహారేళ్ళ పడుచు దనంలో కాయ కష్టం చేసుకొనే పల్లెటూరి సౌందర్యాన్ని తిలకిస్తూ గుటకలు మింగాడు. రంగమ్మ కడుపు చేత్తో పట్టుకొని వుంగరాలు తిరిగిపోతూ యమయాతన అనుభవిస్తూవుంది. డాక్టర్‌గారు చేతిలోని ఉత్తరాన్ని డ్రాయర్లో పెట్టేస్తూ —

"ఊఁ! అయితే ముసలయ్యా! ఈజబ్బు చాలా సీరియస్‌గా వుందయ్యా! చాలా ఖర్చవుతుంది నీకు ఏమంటావ్?"

"అవుతే అవ్వద్దిలేయా! ముందు పిల్ల దాన్ని కాస్త పరీచ్చించి చెప్పండి బాబూ!"

"ఏం పర్వాలేదు తాతా! వందరూపాయలు మందులకే అయిపోతుంది. ఇక నా ఫీజూ, మంచం అన్నీ కలిపి నూట యాభై రూపాయలపైన అవుతుందయ్యా!"

"అయ్యబాబోయ్! తప్పరే అట్టాగంటే బీదోల్లమి యెట్టాగయ్యా! ఆడకీ డబ్బు సాల్దేమోనని ఎడ్లబండి నమ్మేసి వందరూపాయలట్టుకొచ్చినా, క్షమించాల. యీ వందా మీకాడుంచుకుని పిల్లదానికి నయం సెయ్యి బాబూ! రచ్చించాల మా రాజా!" అని ముసలయ్య దీనంగా వేడుకుంటూ పది పది రూపాయల నోట్లను టేబిల్ మీద వుంచాడు. డాక్టర్ సుధాకరం చెయ్యి యథాలాపంగా వాటిని అందుకుని పాంట్ జేబులోకి వెళ్ళిపోయింది.

రంగమ్మను పరీక్షించి ఆమెకు యేవో ఇంజక్షన్లు రెండు యిచ్చేసి వార్డ్‌లో అడ్మిట్ చెయ్యమని గోపికి చెప్పివాళ్ళను అక్కడ్నుండి పంపేసాడు. చూడవలసిన పేషెంట్లను అందర్నీ అరగంటలో పరీక్షించి రాగవలసిన డబ్బులు గుంజుకుని తీరుబడి ఒరిగించుకున్నాడు.

డాక్టర్ సుధాకరం ఒంటరిగా ఆలోచిస్తూ కూర్చున్నాడు. సీలింగ్ ఫాన్ గాలికి అతని వుంగరాల జుట్టు రింగులు రింగులుగా తిరుగుతూ వుంది. అతని ఆలోచనలు టేబిలు మీద నుండి అప్రయత్నంగా గతంలోకి వెళ్ళాయ్!

తండ్రెవరో తెలియని సుధాకరం స్కూల్ టీచర్‌గా పనిచేసే తల్లి శారదమ్మకు ఒక్కగానొక్క కొడుకు. అమ్మ అతి కష్టంమీద పడరాని పాట్లు పడి అతన్ని తగిలించింది. అతడు మెడిసిన్ మూడో సంవత్సరం చదువుతున్నప్పటి రోజులు యిప్పటికి తెరమీది సినిమా బొమ్మలా కనిపిస్తూనే వున్నాయి. అప్పుడే శారదమ్మ రిటైర్ అయిపోయి మంచాన పడింది. సంసారాన్ని ఆదుకునే నాథుడెవ్వరూ లేకపోయ్యారు. దినం గడవడమే మహా ప్రళయంగా మారింది. అప్పటికీ తన క్లాస్‌మేట్ సంధ్య సహకార సంపత్తితో రోజులు గడుస్తున్నాయ్. సంధ్య కలవారి అమ్మాయ్. మెడికల్ కాలేజీలో జేరినప్పటి నుండీ సుధాకర మంటే సంధ్యకు ఎనలేని ప్రేమానురాగాలు. కాలేజీలో గాని, బయట గాని అతన్ని ఒక్క క్షణం విడిచి వుండలేదు సంధ్య. ఆ ప్రేమానురాగాలు దినదినాభివృద్ధి చెందుతూ ఆమెలో ఎన్నో ఆశలను రేకెత్తించాయ్. ఎన్నో గాలి మేడలు సిమెంటూ కాంక్రీటూ ఖర్చు లేకుండానే కృష్ణ రోడ్డున ఇసుకలో కట్టేసుకున్నారిద్దరూ!

అప్పటికే తల్లి అవసానదశలో మిణుకు మిణుకు మంటూ గాలిలోని దీపంలా కొట్టుకులాడ్తూ వుంది.

"బాబూ! అమ్మాయికి కాఫీ పట్టించమంటారా?" అంటూ ఇంతకు క్రితం వచ్చిన ముసలయ్య అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ వచ్చి అడిగాడు. ఆలోచనా తరంగాల పొద్దిటిలోంచి తేరుకుని తడబడుతూనే —

"ఆఁ! ఆఁ! కొద్దిగా పట్టు. ఎక్కువగా వద్దు." అని సాలోచనగా అతన్ని తరిమేస్తున్నట్టుగా చెప్పాడు. ముసలతను అక్కడ్నుంచి కదిలి వెళ్ళిపోయాడు. సుధాకరం అప్రయత్నంగానే డ్రాయర్ లాగి యిందా





నాణ్యతకు, మన్నికకు 'శుమిండ్' బ్రాండ్
ఇడ్లీస్టాండ్లు, ఇడ్లీపాట్లు, మిల్కు కుక్కర్లనే
వాడండి.
వంటయింటి శోభకు 'శుమిండ్' వంట సామాగ్రులు.
అన్ని స్టెయిన్‌లెస్ స్టీలు షాపులలోనూ,
ముఖ్య బజార్లలోనూ లభించును.
తయారుచేయువారు:
శుభోదయ మెటల్ ఇండస్ట్రీస్
భీమవరం (A.P.)

కటి ఉత్తరాన్ని పైకి కంపిస్తున్న చేతులతో తీసాడు. ఆ ఉత్తరాన్ని చూస్తూ వుంటే అతనికి బుసలు కొడ్తున్న నాగుబాము తన ఎదురుగా టేబిల్ మీద అడుగు దూరంలో తన కళ్ళనే సూటిగా పగతో చూస్తున్నట్టుగా కనిపిస్తూ వుంది. ఉత్తరాన్ని మడతలువిప్పి అడుగు దూరంలోంచే చూసాడు. కళ్ళు బైర్లు క్రమ్ముతున్నట్టుగానూ, తల గిర్రున తిరుగుతున్నట్టుగానూ అనిపించింది. ఇక తప్పదన్నట్టు పరిభ్రమిస్తున్న మనస్సుతో సిగరెట్ కేస్‌లోంచి సిగరెట్ తీసి వెలిగించాడు. దమ్ముమీద దమ్ము నాలుగైదు సార్లు గబగబా పీల్చాడు. ఊపిరితిత్తులనిండా పొగ నిండి పొడిదగ్గు వచ్చింది. గొంతు సవరించుకుని తేరుకున్నాడు. ఉత్తరంలోని రెండవ పేరా అక్షరాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయ్—!

"నాకు తెలుసు డాక్టర్! మీది శిలా హృదయమని. సామాన్య మానవుల కుండే దయాదాక్షిణ్యాలు మీ హృదయాని కుండవని నేనానాడే గ్రహించాను డాక్టర్. మీలో డాక్టర్లకుండే కరుణార్ద్ర హృదయానికి బదులుగా కఠినశిల వంటి గుండె వుందని. అందుకే ఆనాడు బ్రతుకుబాటల అంచుల్లో పోరాడుతూ పీడితహృదయంతో కొట్టుకులాడ్తున్న నా భర్తను, ఒక్కగానొక్క జీవనాధారాన్ని కాపాడమని కాళ్ళా వేళ్ళా పడితే —నా అందంతో చెలగాటా లాడుతూ, నా పరువాన్ని ఆస్వాదించాలని వుర్రూతలూగావే గాని, చివరకు నా స్వామిని నా కోసం రక్షించలేకపోయావ్? నాకు తెలుసు డాక్టర్! నీ వద్దకు నా భర్తను తీసుకొచ్చేసరికే నల్లతెర నన్ను నిండా ముంచేస్తూ వుందని, అయినా — గతిలేక నా భర్తను రక్షించుకోవడం కోసం, నా సర్వస్వమైన నా స్వామిని రక్షించుకోవటం కోసం విధివంచితురాలినై నీ కోరికలు తీర్చడానికి దాసోహమన్నాను. అయినానువ్వేం చేసావ్ డాక్టర్? అప్పటికే మరణించిన నా భర్తకు నీళ్ళ ఇంజెక్షన్లిచ్చి నన్ను మభ్యపెట్టాలని చూశావ్! అయినాసరే అన్నిటికీ సిద్ధపడ్డాను. అలాంటి నాకు నువ్వేంచెప్పావో ఒక్కసారి జ్ఞాపకంతెచ్చుకో డాక్టర్! నాభర్త పది నిముషాల్లో బ్రతుకుతాడని వ్యర్థప్రసంగాలుచేస్తూ ఆకలి గొన్న చిరుత పులిలా నావైపు దోరగా, కోరగా చూస్తూ నా భుజంమీద నొక్కావ్! అయినా సహించాను డాక్టర్! నా స్వామికోసం నువ్వు చేసిన అక్రమాలన్నింటినీ సహించాను. నా భర్త అప్పటికే చనిపోయినట్టు అందరూ అనుకుంటూవున్నా నన్నింకా భ్రమింప జేసి మభ్య పెడ్తూ నిద్రపోతున్నాడనీ. యిప్పు డప్పుడే లేవడనీ. ఆ జబ్బుకు మత్తు ఇంజక్షనే శరణ్యమనీ చెప్పి నన్ను నీ వైపుగా త్రిప్పుకున్నావ్!

నాకు నువ్వు చేసిన ప్రతి పనీ క్షుణ్ణంగా జ్ఞాపకముంది డాక్టర్! నాతో పనుందంటూ నన్ను నీ పెర్సనల్ రూమ్‌లోకి తీసుకుపోయావ్. మరిచిపోలేదుగా డాక్టర్! కల్లబొల్లి కబుర్లెన్నో చెప్పి పూర్తిగా వివస్త్రను చేసి నన్నావరించావ్! అయినా సరే అన్ని అకృత్యాలకూ హృదయం సల సల కాగుతున్నా భరించాను. నాస్వామి నాకు దక్కితే చాలనే అనుకున్నాను. నా ఆశలు నిరాశలే అయ్యాయ్. నా భ్రమలన్నీ భ్రమరంలాంటి నీ కఠిన కసాయి గుండెల్లో ప్రరిభ్రమించాయే గాని నా స్వామి నాకు దక్కకుండానే నన్ను అనాధగా వదిలి ఎప్పుడో వెళ్ళిపోయాడు. ఏం? నీ కింకా ఆశ తీరలేదా? అందుకే కాబోలు అరగంట తర్వాత తాపీగా బయటకొచ్చి నా భర్తను పరీక్షించి, బెడ్సు శాశ్వతంగా ఖాళీ చేశాడని చెప్తూ కరడు గట్టిన మనసుతో దూరంగా వెళ్ళ తేలిగ్గా నవ్వుతూ సిగరెట్ పీలుస్తూ నిల్చున్నావ్. అంతకంటే నన్ను ఆశ్చర్యపరచిన నీ చిద్విలాస మేమిటంటే ....? చెప్తాను డాక్టర్, చెప్తాను. భయపడకు! నీ అంతర్యం లోని అంతర్యాన్ని వెలికి దీసి నీ కళ్ళ ముందు నీకే చూపించి నిన్ను చిత్రవధ చేస్తేనే గాని నాలో చెలరేగుతున్న ప్రతీకార వాంఛ తీరదు!

మరణించిన భర్తను క్రిందికి దింపి దయాద్రుల సహాయంతో స్మశానానికి తీసుకెళ్ళే ప్రయత్నాలు చేసుకుంటూ వుంటే నీ కాంపౌండర్‌ను నా వద్దకి పంపించి నీవు చేసిన వైద్యానికి ఫీజు చెల్లించి శవాన్ని బయటకు తీసుకెళ్ళమంటావా? ఆహా! ఎంత జాలి హృదయం డాక్టర్ నీది? ఎంత దయతో నిండిన మనసుంది డాక్టర్ నీకు? నా దగ్గర అప్పుడు చిల్లి గవ్వయినా లేదని నేను బోధిస్తూ వుంటే నీ ఫీజు చెల్లించడం కోసం నా మెడలో ఉరి త్రాడులా మిగిలి నన్ను వెక్కిరించే నా మంగళసూత్రాలు వూడబెరికించి నిర్దయగా నన్నూ నా భర్త శవాన్నీ బైటకు నెట్టించి నీలో కలిగిన మాలిన్యాన్ని ఫినాయిల్‌తో కడిగించి శుద్ధి చెయ్యిస్తావా డాక్టర్ ఇదేనా వైద్య విద్యా ప్రవీణులూ, కోవిదులూ నీకు నూరిపోసిన సూక్తిసూత్రాలు! ఆగు, అక్కడే ఆగు డాక్టర్! నీ మాలిన్యాన్ని వెళ్ళగక్కుతూ నీకు చూపిస్తున్నానని భయపడి నా ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చెయ్యాలని చూస్తున్నావా డాక్టర్! లాభం లేదు డాక్టర్. అడుగడుగునా నిన్ను వెంటాడుతూన్న పగబట్టిన నాగుబామును డాక్టర్. నా పగ. ప్రతీకారవాంఛలూ తీరేవరకూ నిన్ను వదలను డాక్టర్. నీలో అణువణువునా ప్రవేశించి నిన్ను పరిపూర్ణంగా నా జ్వాలాసమూహంతో దగ్ధం చెయ్యకుండా నిన్ను .... నిన్ను అంత సులభంగా వదుల్తా

లేడీస్ ఫస్ట్



అన్నట్టు స్త్రీలకు కావలసిన అన్ని రకముల అధునాతన వస్త్రములు మాత్రమే లభించేవి.

కాని యిప్పుడు పురుషులకు కూడా అలాటి అవకాశము కల్పించాము.

అందానికి, మన్నికకు పేరుగాంచిన గ్వాలియర్, హార్వే, డి. సి. యం., యస్. డి., రేమాండ్సు, ఫెమినా, పోదార్స్, సుభాష్, విపుల్, విమల్ స్ట్రెచ్‌లాన్, విజయలిన్ డబుల్‌నెట్ మిల్లుల టెరిపూల్, టెరిన్, టెరికాట్ సూటింగ్సు, షర్టింగ్సు లభించును.

స్ట్రెచ్‌లాన్ సూటింగ్సు సరిక్రొత్త రకములు వచ్చియున్నవి.

femina

ఫోన్ నెం. 61655

ఫెమినా

జె. డి. హాస్పిటల్ రోడ్,
గవర్నరుపేట,
విజయవాడ-2.

నను కున్నావా డాక్టర్ !"

"బాబుగారూ అమ్మగారు లోపలికి ఒక్కసారి మిమ్మల్ని రమ్మంటున్నారండి!" గోపీ మేడమీది కామేశ్వరి గదిలోంచి వచ్చి చెప్పాడు. చదువుతున్న ఉత్తరాన్ని అలాగే పాంట్ జేబులో వుంచుకొని గుండె లరచేత్తో పట్టుకొని మేడ మెట్లెక్కి తడబడుతున్న అడుగుల్తో భార్య కామేశ్వరి గదిలోకి వెళ్ళాడు.

"ఏం ? ఇంకా పని కాలేదా ? అక్కడే వుండిపోయారు ?" కామేశ్వరి అతనికి టవల్ అందిస్తూ ఆప్యాయంగా అడిగింది.

"ఆఁ ! అహ ! ఇంకా పూర్తి కాలేదు. కొత్త కేస్ వచ్చింది !" మనసు చిక్కబట్టుకొని మదిలో చెలరేగిన ప్రకోపాలను అణిచి వేస్తూ చెప్పాడు — ఆమె ముఖంలోకి చూడ లేక బెడ్ మీద వాలుతూ.

"ఏం ? అలా వున్నారేం ? ఆకలి వెయ్యడంలా ? ముఖం కడుక్కోండి భోజనం చేద్దురుగాని !" సాదరంగా అతని చేతిని పట్టుకొని లాగుతూ అడిగింది.

"నువ్వు భోజనం చేసావా ?" అడిగాడు ఎక్కడో చూస్తూ.

"ఆఁ ! ఎప్పుడో అయిపోయింది. మీ కోసం కాచుకుంటే....!" కిలకిలా నవ్వింది.

"నువ్వు పద. డ్రెస్ ఛేంజ్ చేసుకుని వస్తాను !"

కామేశ్వరి డైనింగ్ హాల్లోకి వెళ్తూవుంటే పరధ్యానంతో, పాంటూ షర్టూ వూడదీసి స్టాండ్ మీద పడేసి పైజమా లాల్చీ వేసుకుని డైనింగ్ హాల్లోకి వెళ్ళాడు. కామేశ్వరి వడ్డిస్తూ వుంటే ఏదో లోకంలో విహరిస్తున్నట్టుగానే మెల్లగా తింటున్నాడు.

పని పిల్లాడు గుమ్మంలో నిలబడి

"అమ్మగారూ ! పిలిచారట ?" అడిగాడు.

"అవున్రా రాముడూ ! బజారు కెళ్ళి ఆపిల్స్ తెస్తావేమోనని !" అంటూ వాడి వైపు చూసింది. ఫ్రిజ్ లోని కాళీరేక్ చూస్తూ

"డబ్బు లియ్యండి. ఇప్పుడే సైకిల్ మీద వెళ్ళి తెస్తాను."

"ఉండు. అటువైపు గదిలోకిరా ! ఇస్తాను !" కామేశ్వరి బెడ్ రూమ్‌లోకి వెళ్ళి గాడ్రేజ్ బీరువాలోంచి తన పర్స్‌ను తీసి చూసింది. చిల్లర నోట్లు కనిపించలేదు. భర్త పాంట్ లో చిల్లరనోట్లేమైనా వున్నాయేమోనని జేబులో చెయ్యి పెట్టింది. ఆ జేబులో ఉత్తరం మాత్రమే చేతికి తగిలింది. ఆకతాయిగా ఉత్తరం మడత విప్పి నాలుగు పంక్తులు చదివింది. ఉత్సాహం, భయం, అనుమానం, ఆవేదన అన్నీ కలగాపులగంగా ఒక్కసారి ఆమెలో ప్రజ్వరిల్లాయ్ ఆ ఉత్తరాన్ని అలాగే తన జాకెట్ లోకి మడిచి పెట్టేసుకుంది. పాంట్ రెండవ జేబులో చిల్లర నోట్లు ఆరు తీసి పాంట్‌ను యధా ప్రకారంగా స్టాండ్ మీద వేసి గది బయటకు వచ్చింది. రాముడికి ఆ చిల్లర నోట్లు యిచ్చి పంపింది.

"రాముడూ ! మంచినీళ్ళు....!" అంటూ భర్త పిలిచాడు.

"ఆఁ ! వస్తున్నా ! రాముడికి చిల్లర నోట్లిచ్చి పంపిస్తున్నా !" రెండు క్షణాల అనంతరం బిరబిరా డైనింగ్ హాల్లోకి వచ్చి ఫ్రిజ్ డయిర్ డోర్ తెరిచి చల్లటి మంచినీళ్ళ సీసానుతీసి గ్లాస్‌లోకి వంపుతూ నిర్లిప్తంగా అతనిముఖాన్ని చూసింది. మంచినీళ్ళగ్లాస్‌ను అతని ముందుంచుతూ యీసారి సూటిగా అతన్నే చూసింది. డాక్టర్ ముఖకవళికల్లో యిప్పుడు మార్పేమీ కనిపించడంలేదామెకు భోజనానంతరం షాంక్ వద్దకు వెళ్ళాడు.

ఏదో స్ఫురించినట్టుగా ఆమె అతనివద్దకు వెళ్ళి —

"అన్నట్టు ! భోజనంచేసి ఏదో మెడికల్ మీటింగ్‌కు వెళ్ళాలని చెప్పారుగా ఉదయం....?" జ్ఞాపకం చేసింది తెచ్చిపెట్టుకున్న నవ్వును అతని మీద చిలకరిస్తూ —

"ఓఁ ... అవునవును ! సమయానికి జ్ఞాపకం చేశావ్. క్విక్.... క్విక్ ! అప్పుడే మూడయింది." ఆదరా బాదరా టవల్‌తో తుడుచుకుంటూ బెడ్ రూమ్‌లోకి పరుగెట్టాడు. కామేశ్వరి తనలో తాను నవ్వుకుంటూ అతని వద్దకువెళ్ళి వక్కపొడి డబ్బా నందించింది. పాంటూ షర్టూ వేసుకుంటూనే రెండు పలుకులు నోట్లోవేసేసుకుని క్రిందకు పరుగెత్తుతున్నట్టుగా హడావిడి పడ్తూ మేడ మెట్లు దిగి వెళ్ళిపోయాడు.

కామేశ్వరి అయిదు నిముషాలు గుమ్మం దగ్గరే నిల్చుని భర్త వెళ్ళిన మార్గంలో దృష్టి నిలిపి చూసింది బరువుగా నిశ్వాస వదుల్తూ బెడ్ రూమ్ తలుపులు మూసేసుకుని పరుపు మీద వాలింది. కామేశ్వరి వయస్సు ఇరవై ఆరు సంవత్సరాలుంటాయేమో, సంతాన ప్రాప్తి లేకపోవడంతో ఆమె అందం చెక్కుచెదరకుండా గత ఆరేళ్ళ నుండీ అట్లాగేవుంది. జాకెట్లో పదిలంగాదాచిన ఉత్తరాన్ని పైకితీసి విప్పారిన కళ్ళతో వింతగా చదివింది. ఒక్కొక్క పేజీ చదువుతూవుంటే ఆమె హృదయంలో అగ్నిగోళాల్నుండి ప్రజ్వరిల్లి విరజిమ్మబడుతున్న ద్వేషమూ. క్రోధమూ. అసహ్యమూ అన్నీకలిసిన లావా మాదిరిగా ఆమె మనస్సు కుత కుత లాడింది. డాక్టర్ సుధాకరంలో ఇన్ని నిగూఢ సత్యాలు దాగివున్నాయన్న రహస్యం పెళ్ళయినప్పటి నుండీ యింతవరకూ కని పెట్టలేక పోయానే అన్నబాధ ఆ అగ్ని గోళాల్నుండి వెలువడిన లావా కంటే కూడా అనంతంగా ఆమెను క్రుంగదీసింది.

ఆ రాత్రి సుధాకరం ఇంటికి రాలేదు. ప్రసూనవడిలో ప్రశాంతగా మైమరచి నిద్రపోయాడు. ప్రసూన అతన్ని పదిలంగా తన బాహువుల్లో నొక్కిపెట్టిదగ్ధమౌతున్న అతని హృదయాన్నిపన్నీటి జల్లుల్తో చల్లార్చివేస్తూ వుంది. ఆమె కలిపిస్తున్న ప్రేమానురాగాల అనుభూతుల్లో సుధాకరం ఆ ఉదయం నుండి తనలో చెలరేగిన భయభ్రాంతుల్ని సాంతం పారద్రోలి వేశాడు. ప్రసూన వడిలో తలపెట్టి హాయిగా పడుకుండిపోయాడు నిశ్చింతగా.

మరునాడుదయం ఇంటివద్ద కామేశ్వరి అతన్ని విస్మయంతో ముంచకుండా సహనంతో తియ్యగా మాట్లాడుతూ వుండిపోయింది. స్నానాదులు ముగిసిం తర్వాత ఇస్త్రీ బట్టలు వేసుకుంటున్నప్పుడు చూసుకున్నాడు విడిచేసిన పాంట్ లోని ఉత్తరం కోసం.

"కాముడూ ! ఈ పాంట్ జేబులో కాయితా లేమైనా చూశావా ?" అంటూ ఆదుర్దాగా అడిగాడు.

"ఏమండీ ? నిన్న చిల్లర నోట్లకోసం వెతికినప్పుడు ఏవో కాగితాలుంటే బీరువాలో పెట్టాను !" దరహాస వదనంతో మామూలుగానే జవాబిచ్చింది.


సుధాకరం "హమ్మయ్య" అనుకుంటూ బీరువాలోని ఉత్తరాన్ని తీసుకుంటూ —

"నువుగాని చదవలేదు కదా —?" వుత్సుకతతో అడిగాడు.

"లేదండీ — నా కెక్కడ తీరిందీ !"

ఊఁ ! సరేలే ! నేను క్రిందకు వెళు


## మీకు సంతానం లేదా ?



ఆపరేషన్ యితర వైద్యవిధానముల చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు, మా సలహా సంప్రదింపులచే. దేశములో పలు ప్రాంతముల స్త్రీలు సంతానవతులై పంపిన ప్రశంసాపత్రము లనేకము గలవు.

ఉచిత సలహా. వివరములకు....

**శ్రీ నాగార్జున మూలికా కుటీరం**

రైల్వేస్టేషన్ వద్ద ! ! రామాలయం వీధి,

తెనాలి - 2.

తున్నాను !" అంటూ గదిలోంచి బయటపడి హాస్పిటల్లోకి వెళ్ళిపోయాడు. కామేశ్వరి అతడు అదరాబాదరాగా వెళ్తూవుంటే "మూర్ఖుడు" అని లోలోన తిట్టుకుంటూ తదేకంగా రెండు క్షణాలు గుమ్మంలోంచే అతన్ని వెనకనుండి చూస్తూ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

మూడు గంటలు నిర్విరామంగా పని చేసి ఖాళీగా కుర్చీలో కూర్చున్నాడు. ఉదయం నుండి ఉత్తరాన్ని చదవాలనుకున్న కుతూహలం అతన్ని తొందరజేసింది. జేబులోంచి ఉత్తరాన్ని ఠక్కు ఠక్కుమంటూ తీశాడు. పేజీలు త్రిప్పి క్రితంరోజు చదువుతూ ఆపేసిన పేజీని వెదికి పట్టుకున్నాడు. చేతులు గజ గజ వణుకుతున్నట్లయింది. అయినా నిన్నటి పరిభ్రమణం అతనిలో కనిపించడం లేదు. ధైర్యాన్ని చిక్కబట్టుకొని చదవడం ప్రారంభించాడు....

"నీ గతాన్ని త్రవ్వి నీ కరకు హృదయానికి పునాది లెక్కడున్నాయో వెదకాలనుకున్నాను డాక్టర్ ? పాచికలు నేర్పుగా పరిచాను. పద్మవ్యూహంలో యిరుక్కున్నావ్ నువ్వు. బయట నిల్చుని నిన్నే గమనిస్తున్నాను నేను. నీ గత చరిత్ర నువ్వనుకునేంత దర్పంతో వెలిగిపోలేదు డాక్టర్ ! నీ తల్లి మరణానంతరం నువ్వు - నువ్వు సంధ్య ఎంత వేడుకుంటున్నా వినకుండా ఆమెను భ్రష్టురాలిని చేసి మాయమయ్యావ్ ; ఆమె జీవితంలో కోడెనాగులా ప్రవేశించి నీ దారిద్ర్యంలోని బలహీనతలను ఆమెమీదవిషజ్వాలల రూపంలో ప్రయోగించావ్. సంధ్య నిన్నెంతగా ప్రేమించి తన సర్వస్వాన్నీ నీ కర్పితం చేసిందో ఆ నాడూ యీ నాడూ నువ్వు గ్రహించలేని మూర్ఖుడివి డాక్టర్. ఆమె ధన, మాన, ప్రాణాల్ని నీ హస్తగతం చేసుకుని విచ్చలవిడిగా స్వైరవిహారం చేశావ్ సంధ్య గర్భంతో తలెత్తుకోలేక ఎబార్షన్ చెయ్యించుకుంది కాని, విధి కుతంత్రాల మాటున విధిగా కూలిపోయి మట్టిలో కలిసిపోయింది. అప్పుడు నువ్వూహించినట్లు ఆమె నీ పరంజేసిన ధనం నీ చదువు పూర్తిచెయ్యడానికి దోహదకారి కాలేదు. జ్ఞాపకముంది కదూ డాక్టర్. నీవు గుంటూరు నుండి డబ్బుతో బొంబాయి పారిపోవడం ? జ్ఞాపకముంది కదూ డాక్టర్. సంధ్య అన్నయ్య సురేష్ నీమీద పగబట్టి నిన్ను హతమార్చాలని ప్రయత్నం చెయ్యడం ? ఆ భయంతో డబ్బు విచ్చలవిడిగా విరజిమ్ముతూ దేశాన్నంతా కొంటూసంటూ రాజకుమారుడి వేషాన్ని ధరించావ్. అపును పాపం ! ఇది జరిగి పదేళ్ళపైనే అయింది గదూ ; నీవు మరిచిపోయి కొత్త పుస్తకంలోని కొత్త పేజీలు తిప్పుతూ పాత పేజీలను మరిచిపోతున్నావ్. అంతేలే డాక్టర్ ! బ్రతుకు తెరువు తెలిసిన దేశ నాయకుడివి నువ్వు. వున్నడబ్బంతా రెండునెలల్లోనే కర్పూరంలా కరిగిపోతే యిక గతిలేక ఆ సమయంలో


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

తూర్పు సర్కిల్ గుంటూరు (ఆంధ్రప్రదేశ్)

టెండరు నోటీసు

1. ఈ దిగువ పనికి ఎల్. ఎస్. కాంట్రాక్టుమీద సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) తూర్పు సర్కిల్, అరండల్‌పేట, 3 వ లైను, గుంటూరు - 522002 వారిచే ది. 19-6-74 న సాయంత్రం 3 గం॥ వరకు తీసుకొని, అదే రోజున 3 30 గం. లకు తెరవబడును.

| వ. నెం. | వివరములు | ధరావత్తు సొమ్ము | టెండరు షెడ్యూలు ఖరీదు | పని గడువు |
|---|---|---|---|---|
| 1. | గుడివాడ వాటరు సప్లయిస్కీము. పేజి- 2 కుగాను 0 35 యం. జి. డి. (1 59 09యం. యల్ . డి ) రేపిడ్ కెపాసిటికి సివిల్ వర్క్సుతోసహా రేపిడ్ గ్రావిటీఫిల్ట్రేషన్ ప్లాంటుకు మెకానికల్ ఎక్విప్‌మెంటు సప్లయి, డెలివరి, ఇన్‌స్టలేషన్ చేయుట. | రు 3,555/ | రు. పై 40 00 (పోస్టు ఛార్జీలతోసహా) | 6 నెలలు. |

2. టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తుమీద ది. 16 5 74 నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) తూర్పు సర్కిల్, అరండల్‌పేట, 3వలైను గుంటూరు522002 వారినుండి పొందవచ్చును. షెడ్యూలు ఖరీదు పై నుదహరించిన ప్రకారము (తిరిగి ఇవ్వబడదు.) ఏ సబ్‌ట్రెజరీ, స్టేటుబ్యాంకు, రిజర్వు బ్యాంకులలోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(పబ్లిక్ హెల్తు) విజయవాడ పి. డబ్ల్యు. డి. ఒ. ఆర్. అకౌంటు హెడ్డు క్రింద చెల్లించి సదరు ట్రెజరీ చలాను, దరఖాస్తుతో జతపరచి పంపవలెను. మనియార్డర్లు, చెక్కులు, డ్రాఫ్టులు అంగీకరింపబడవు. ది. 25 5 74 తేదీ తరువాత టెండరు షెడ్యూలుకు గాను, చేరు దరఖాస్తులు, సాధారణముగా పరిశీలించడము జరుగదు.

3. టెండరు డాక్యుమెంట్లు, పోస్టుద్వారా పంపబడును. దాని కారణముచే గాని, తదితర ఆలశ్యములకు, లేదా డాక్యుమెంట్ల దరఖాస్తు దారులకు సకాలములో చేరకపోయినందులకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు. అందువల్ల టెండరు పెట్టదలచినవారు తమ దరఖాస్తులను తగినంత ముందుగా పంపవలయును.

4. టెండరు డిపార్టుమెంటువారు సప్లయి చేసిన నిర్ణీత ఫారములోనే దాఖలు చేయవలయును. వాటిని సీలు వేసిన కవరులోనే పెట్టి కవరుపైన పనిపేరు, టెండరు తెరుచు తేది తెలుపుచు "టెండరు" అని వ్రాసి పంపవలయును. మనియార్డర్లు, చెక్కులు, ధరావత్తు సొమ్ము క్రింద అంగీకరించబడవు. ధరావత్తుసొమ్ము ట్రెజరీ చలాను రూపమునగాని లేక డిమాండ్ డ్రాఫ్టు రూపమునగాని చెల్లించి సదరు టెండరుకు జతపరచవలెను.

5. ఏ టెండరుగాని పై నుదహరించిన 4 వ పేరాలోని నిబంధనలకు లోబడని ఎడల తిరస్కరించబడును.

6. ఇంతవరకు గవర్నమెంటుఆర్డరు నెం. 1077 పి.డబ్ల్యు. డి. 10.7.67ప్రకారము రిజిష్టరు కాని టెండరు దారులు తగిన రుసుము చెల్లించి తమ పేరు రిజిష్టరు చేయించుకొని వలయును.

7. డిటైల్డు టెండరు నోటీసులో నిర్ణయించబడిన చట్టప్రకారము తృప్తికరముగా పని చేయుటకుగాను పై నుదహరించిన ధరావత్తు సొమ్ముగాక, 7 1/2% (మొత్తము పని విలువ మీద) తదుపరి ధర్మావత్తు సొమ్ము క్రింద నిర్ణయించబడిన టెండరుదార్ల వరుస బిల్లులనుండి మినహాయింపు చేయబడును.

8. ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు, టెండరు భాగంగా గాని పూర్తిగా గాని అంగీకరించుటకు గుంటూరు పబ్లిక్ హెల్తు సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి హక్కు గలదు.

సం॥ కె. యస్. వెంకటాచార్ 24-4-74

సూపరింటెండింగ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు తూర్పు సర్కిల్,

గుంటూరు - 522002.

ఉధృతంగా చెలరేగిన పాకిస్తాన్ యుద్ధంలో నువ్వు మిలట్రీ హాస్పిటల్‌లో అసిస్టెంట్. డాక్టర్‌గా కుదురుకున్నావ్. నీకున్న మెడికల్ కాలేజీ క్వాలిఫికేషన్ సహాయంతో.

అప్పుడె కదూ. డాక్టర్. నీకు మంజులతో పరిచయం కలగడం? అప్పుడే కదూ డాక్టర్. నువ్వు డాక్టర్ సుధాకరం అనబడే మా బాస్ చెల్లెలయిన మంజులను నీ గుప్పెట్లో బిగించి నువ్వామెను వివాహం చేసుకోవటం! అప్పుడే కదూ డాక్టర్ నువ్వు తండ్రివి కావడం? జీవితం ప్రశాంతంగా సాగిపోతుందని భ్రమించావ్ కదూ డాక్టర్! లేదు - లేదు - నీ ఆశలకు ఆనకట్టలు వేశా నక్కడే. అసలు సిసలైన డాక్టర్ సుధాకరం యుద్ధంలో మరణించాడు. అతని పేరుతో వున్న మెడికల్ సర్టిఫికెట్ల మీద నీ దృష్టి పడింది. పేర్లు ఒకటైన మాత్రాన మనుషులు వొక్కటే అనగలవని యెలా భ్రమించావ్ డాక్టర్! అసలు నువ్వు డాక్టర్ వేనా?...?"

"సార్! సార్! నిన్న మధ్యాహ్నం జేర్చిన పేషెంట్ సీరియస్‌గా వుందిసార్!" అంటూ అవాంతరం కలిగించాడు హడావిడిగా వచ్చినగోపి. ముచ్చెమటల్లో స్నానంచేస్తున్న డాక్టర్ సుధాకరం వాడి మాటలకు వెంటనే కోలుకోలేక పోయాడు. రెండు నిముషాలు మతి భ్రమించిన వాడిలా అతడినే చింత నిప్పుల్లాంటి కళ్ళతో చూస్తూ —

"ఏం? మళ్ళీ ఏమైంది?" ఇద్దరూ కలసి వార్డులోకి వెళ్ళారు.

"ముసలయ్యా! ఇలారా" అంటూ ముసలతన్ని ప్రక్కగా పిలిచాడు డాక్టర్ సుధాకరం. "మీ అమ్మాయికి గర్భస్రావం జరిగింది. అర్జంటుగా రక్తం సీసాలు తెప్పించాలి. రెండు వందల రూపాయలు నిముషాల మీదకావాలి. డబ్బు తెచ్చావా?" అడిగాడు ఆదుర్దాగా.

"ఏది తండ్రీ! మళ్ళీ నిన్న సాయంత్రం ఆడకు బోయి నాంచారయ్యను అడిగి యింకో ఎందుకు కొచ్చా! ఇదిగో నాయనా యియ్యే వున్నాయ్ నా కాడ. ఇవి తీసుకొని ఆరకత మేందో తెప్పించి నాతల్లిని కాపాడు బాబూ!" బొడ్లోంచి వంద రూపాయల నోటును సుధాకరం చేతుల్లో వుంచాడు. దానిని చల్లగా అందుకుంటూ వెంటనే సెలైన్ వగైరా చెయ్య వలసిన వైద్యం రక్తం సీసాలు తెప్పించకుండానే చేశాడు. అప్పటికి రంగమ్మ తేరుకున్నట్టుగానే అందరికీ అనిపించింది.

డాక్టర్ సుధాకరం గదిలో కుర్చీలో కూర్చుంటూ వణుకుతున్న చేతుల్తో సిగరెట్ ముట్టించాడు. ఉత్తరాల పేజీలు బరబరా త్రిప్పాడు. పర్యవసానం ఎలా వున్నా ఉత్తరాన్ని పూర్తిగా చదవాలని నిశ్చయించుకున్నాడు. అంతకు క్రితం వరకూ చదివిన పేరాలో నిప్పుకణాల్లాంటి అతని నేత్రాలు భయంలోని ఆవేశతో నిలచి పోయాయ్. దృష్టి ఉత్తరం మీదవున్నా మన సెందుకో మాయని మమతల్ని వెతుక్కుంటూ గత చరిత్రలోని రాజస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లోని మిలటరీ హాస్పిటల్‌లోకి వెళ్ళాయ్! రెండుక్షణాలు అలాగే ప్రూస్సకి వుండిపోయాడు.

"అసలైన డాక్టర్ సుధాకరం, ఎమ్. బి. బి. యస్ డిగ్రీల సర్టిఫికెట్లు నీ వశం చేసుకో డానికి నీ దృష్టి పసిపాపతో వున్న మంజుల మీద కేంద్రీకరించావ్. మరణించిన అన్న శవం మీదపడి హృదయ విదారకంగా ఆమె విలపిస్తూ వుంటే నువ్వు చల్లగా ఆమెకు సెలైన్ ఇంజెక్షన్ యిచ్చి ఆమెను తండ్రితో బాటే స్వర్గానికి పంపించేశావ్! ప్రాణులూ. హంతకులూ. ద్రోహులూ ఎందరినో చూస్తున్నాంగాని నీ లాంటి తెరలోని తెరను మరుగునలాంటి మనసునూ ఎన్నడూ చూళ్ళేదు. అన్న మరణంతో హార్ట్ ఫెయిలయిందని అందర్ని మభ్యపెట్టి మంజులను శాశ్వతంగా మిలిటరీ గౌరవాలతో దహనం చేసేశావ్. ఆమె స్మృతి చిహ్నంగా మిగిలి పోయిన పసిపాపను జలంధర్ అనాథాశ్రయానికి దానం చేశావ్. నువ్వు కన్నతండ్రి వేనా? నీది పాషాణ హృదయం డాక్టర్! కన్న తండ్రికి నీ లాంటి హృదయం యే లోకంలోనూ కనిపించదు.

డాక్టర్ సుధాకరం సర్టిఫికెట్లనూ ఆస్తినీ నీ వశం జేసుకొని మిలిటరీ నుండి డిశ్చార్జి చేయించుకుని అమలాపురం జేరావ్. అప్పుడే గదూ! నీవు తమాషాగా కామేశ్వరిని కలుసుకున్నావ్ హాస్పిటల్లో. అప్పుడే గదూ. ఆమెకు గర్భస్రావం చేసి ఆమె పసుపు దక్కించినట్లు నాటకమాడి యికముందు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేశావ్. జిందాబాద్ డాక్టర్ సుధాకరం. ఎమ్, బి. బి. ఎస్. ఆ మిలిటరీ డాక్టర్ గారి ధర్మమా అని శస్త్ర చికిత్సలో నైపుణ్యాన్ని గడించావ్. ఆయన పుణ్యమా అని మారు మూలల ప్రదేశంలో నువ్వెవరివో తెలియని ప్రాంతంలో నీ నాటకానికి మూడో రంగం తాపీగా వ్రాయ డానికి పూనుకున్నావ్. అక్కడే కదూ! కామేశ్వరిని నీ వలపుల వలయంలో నిస్స హాయురాలిని చేసి శాశ్వతంగా నీదానిగా చేసుకున్నావ్! భేష్! డాక్టర్ సుధాకరం పురుష్ సుధాకర్రావ్! భలే డాక్టరు వయ్యా! ప్రజా సేవా దేశ సేవా అనే నీతి ముసుగుల్లో నీ నీచ కనిపించ కుండా అన్యాయాలూ, అక్రమాలూ విచ్చల విడిగా చేస్తూ అమలాపురం తాలూకాలోని మారుమూల కుగ్రామంలో నీ ఘాత గృహాన్ని ఆరంభించావ్. అప్పుడే! పేరూ పూరూ దూరమైతే, పటిష్టంగా నీ స్వైర విహారాలకు భవంతులు నిర్మించడానికి పునాదులు వేశావ్ కదూ! ఇంతెన్నాళ్ళిలా ప్రజా ద్రోహం చేశావ్ డాక్టర్! నీ పాపం పండే రోజు దగ్గర్లోనే వుంది.

నేను పగబట్టిన నాగుబాముని డాక్టర్! నిన్నింత తేలిగ్గా వదిలేస్తా ననుకున్నావా? లేదు! లేదు! నాలో పరిభ్రమిస్తున్న ఆవేశాలకు నీ జీవితం నా పాదాల అడుగు జాడల్లో నలిగిపోయి ఇసుకరేణువుల్లో కలిసిపోవలసిందే! అంతే! అంతే! దానికి నువ్వు యివ్వలేని మందు నీకు నేనే యివ్వబోతున్నాను."


బరువుగా ఆరు పేజీల ఉత్తరాన్ని ముక్కలు ముక్కలు చేస్తూ సీలింగ్ వైపు తలెత్తి ఏదో ఆలోచిస్తున్నాడు. ఎవరు వ్రాశారీ ఉత్తరాన్ని? ఎవరు వ్రాశారీ ఉత్తరాన్ని? ఇదే ప్రశ్న వందల వందల వేల సార్లు అతని మస్తిష్కంలో రేగుతూవుంది ఆ ప్రశ్నకు సరియైన జవాబు అతనికి దొరకడం లేదు. ఎంత బుర్ర పగలగొట్టుకున్నా, ఎన్ని సిగరెట్లు తగలేసినా అతనికి ప్రపంచంలో ఆ ఉత్తరాన్ని వ్రాసిన వ్యక్తి కనిపించడం లేదు. అరెందరినో తన బాహుబంధాల్లో బంధించాడు. ఎందరు మానవతుల శీలాల్ని వైద్యం పేరుతో దోచుకొన్నాడు. వైద్యం చెయ్యడంలో సిద్ధహస్తుడని తాలూకా అంతా బ్రహ్మాండమైన కీర్తి ప్రతిష్ఠలున్నాయ్. అతడు చేసే శస్త్ర చికిత్స ఏ ఫారిన్ సర్జనూ చెయ్యలేడనే ప్రతీతి ఆంధ్రదేశమంతా ప్రాకిపోయింది

"ఏం? అలా వున్నారీ వేళ?" మేడ మీదకు రాగానే ప్రశ్నించింది కామేశ్వరి గోముగా, భర్త ముఖాన్ని తదేకంగా చూస్తూవుంది.

"ఏం లేదు! ఆ ఉత్తరాన్నిగాని నువ్వు

(మిగతా 39 వ పేజీలో)


దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధవైద్యం



హస్త ప్రయోగం అవయవము చిన్నదగుట, అవసరకాల మందుఅసంతృప్తి శుక్లనష్టం, నపుంసకత్వము, ఉబ్బసం, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునొప్పి, చెవుడు... పోస్టుద్వారా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర, టి. బి. రోడ్, ఫోన్ నెం. 551, తెనాలి.

బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు-17.

SUVARNA

# తెరలో తెర

(16 వ పేజీ తరువాయి)

చదవలేదుగా ?"

"ఏ ఉత్తరం...?"

"ఉదయం నువ్వు నాకిచ్చిన కాగితాలు."

"ఓఁ! అది ఉత్తరమా? ఏదో కథ అనుకుని నాలుగు పేరాలు చదివానంతే!" తేలిగ్గా తేల్చివేస్తున్నట్టు జవాబిచ్చింది.

"చదివావా? చదివావా నువ్వా ఉత్తరాన్ని చదివేసావా?" ఆత్రుతలోని భయం, భయంలోని కోపం, అన్నీ ప్రస్ఫుటంగా అతని కంఠధ్వనిలో ఖంగున మ్రోగుతువుంటే అడిగాడు.

"ఆఁ! ఏముందండీ! పాడుకథ. ఏం బాగాలేదని పూర్తిగా చదవడం మానేసాను. అయినా యీ ప్రసూన యెవరండీ? ఏ పేరు పెట్టి వ్రాసిందే?" తిరుగుటిగా అడిగింది తను ఏం తెలియనట్టే.

"ఏ ప్రసూన......?" తడబ్బా తడబ్బాటుపడుతూ ధైర్యాన్ని కోల్పోయినట్టే అడిగాడు.

"అదేనండీ! ఉత్తరంలోని ప్రసూన, ఏదో అంతేవరనుకున్నాను? మీ ప్రసూన వేరే యింకెవరైనా వున్నారా యేం?" నవ్వుతూ అన్నదేగాని ఆమె మాటల్లోవున్న వ్యంగ్యాన్ని గ్రహించలేకపోయాడు.

"ఓఁ! అవా! అదా!— అది! ఏమో! నాకు తెలియదు!"

"ఎందుకండీ తెలిసే అబద్ధాలాడతారు?"

"నేనేం అబద్ధాలాడాను?" నంగినంగిగా చెప్పాడు.

"ఇది అబద్ధంకాదూ ప్రసూన తెలియదనడం నాకు తెలుసులెండి. మీకింకొక ప్రసూనతో పరిచయముందని!"

"కామేశ్వరీ!" గట్టిగా ఇల్లదిరిపోయేట్టు అరిచాడు.

"ఎందుకండీ యీ నాటకాలు? ఎవర్ని వంచించాలని?"

"కామేశ్వరీ — కామేశ్వరీ! నోరు మూస్తావా? లేదా?"

"నా నోరుమూస్తే యేముందండీ! ప్రసూన నోరు మూయించండి. లేకపోతే నా...?" కళ్ళల్లోంచి నిప్పులు కక్కుతున్నట్టు చెప్పింది.

"ఆఁ! లేకపోతే యేం చెయ్యగలవే?" కోపం పుట్టించిన ఆవేశం వచ్చిపడి చివాల్న బెడ్ మీంచి లేచాడు.

"ఏం చెయ్యాలో అదే చేస్తాను. దాన్ని నిప్పుల్లో [illegible]...?" [illegible] వ్యంగ్యంగా నవ్వుతూ.

"చస్తావ్ - చేస్తావ్! నువ్వుచేసేదేముంది? [illegible] బ్రతుకేం చేసుకుంటావో ఆలోచించుకో!" [illegible] కొరుకుతూ కోపోద్రిక్తుడై తనేం మాట్లాడుతున్నాడో తెలుసుకోకుండానే అనేసాడు.

కామేశ్వరి దిగ్భ్రాంతితో [illegible] అతన్నే సూటిగా చూసింది. అతని క్రూరమైన చూపులు ఆమెను నిలువెల్లా దహించి వేస్తున్నాయ్.

"ఏం? చంపేస్తారా నన్నుకూడా?" గద్గదికంగా అడిగింది.

"నోరుమూసుకొని వుండకపోతే అదేజరుగుతుంది. వింటున్నావా. ఈసారి ప్రసూన పేరు ఎత్తావంటే జాగ్రత్త!"

"ఓహోఁ! అలాగా? అయితేసరే—! కానివ్వండి దీని అంతు తేల్చుకునే వరకూ నేనూ నిద్రపోను!" అని చెప్పి విసవిసలాడుతూ అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

అదే సమయానికి వార్డులోంచి గోడున [illegible] వినిపించింది. గోపీ మేడమీదకు పరుగెత్తుకొచ్చాడు.

"సార్! సార్! రంగమ్మ! రంగమ్మకు చాలా ప్రమాదంగా వుందండీ" గాభరాతో చెప్పాడు.

"ఏం? అయితే, అది బ్రతుకుతుందని యెలా అనుకున్నావురా! చచ్చిం తర్వాత బెడ్ ఖాళీ చెయ్యమని వెళ్ళిక్కడ్నుంచి?" [illegible] పిడికోపం గోపీ మీదకు తిరిగింది. గోపీ స్తంభించిపోయి

"అ. అదికాదుసార్. మనలాయిట్టమర్ని చూసి వెళ్ళమంటున్నాడు సార్!"

"అయ్యగారు లేరని చెప్పు. నేనిప్పుడు రావడానికి వీల్లేదు."


"అలాగేసార్!" అని చెప్పివాడు మేడ దిగి వెళ్ళిపోయాడు.

డాక్టర్ సుధాకరం బెడ్ మీంచి లేచాడు. బీరువా తెరచి అట్టడుగున పాత ఫైల్సులో కొన్ని సంవత్సరాల నుండీ భద్రంగా దాచి వుంచిన డాక్టర్ సుధాకరం సర్టిఫికెట్లనూ డాక్యుమెంట్స్‌నూ వెలుపలికి తీశాడు. రెండు క్షణాలు తదేకంగా వాటినే చూస్తూ గత జీవితాన్ని నెమరు వేసుకుంటున్నాడు. మనసు మనసులో నిలవడం లేదు. మతి భ్రమిస్తున్నట్టుగా గిర గిరా వేగంగా పరుగెత్తే కాలచక్రంలా కనిపించింది. తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. తన కిక ఒక్కటే రాజమార్గం కనిపించింది లీలగా. ఇంకా ఆలోచించాడు. ఈ ప్రణయ ప్రళయంలో అతడు బ్రతికిగుట్టకు పోయినట్టు ప్రగాఢంగా కనిపించింది. దూరంగా తనని వెన్నాడుతుంటూ ఆ ఉత్తరాన్ని వ్రాసిన స్త్రీ ఆకారమేదో అతని మీద మీదకు వస్తున్నట్టుగా భ్రమ కలిగింది. భయవిహ్వలుడై జేబులో సిగరెట్ లైటర్‌ను వెలిగించాడు. [illegible] లైటర్‌ను పట్టుకొని ఒక్కొక్క సర్టిఫికేట్‌నూ అగ్నికి ఆహుతి చేస్తున్నాడు. అవి ఆహుతై పోయి నల్లగా నేలమీద గాలికి లేచి [illegible] వుంటే నల్లత్రాచుపాములో అతని పాదాల మీదుగా ఎగబ్రాకాలని చూస్తున్నట్టుగా కలవరపడుతున్నాడు. ఆపాదమస్తకం ఒక్కసారి జలదరించి బూటు కాళ్ళతో నల్లగా కాలి బుగ్గిపోయిన సర్టిఫికెట్లను నామరూపాల్లేకుండా నలిపి మసి చేశాడు. ధగ ధగ తన హృదయం మండిపోతూ వుంటే యిక అక్కడ భయంతో నిల్వలేక క్రిందకు దిగి వచ్చాడు.

కన్సల్టింగ్ రూములో ఒంటరిగా కూర్చుని తదేకంగా గోడ గడియారాన్ని చూస్తూ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. రాజమార్గమేదో, ముక్తి మార్గంలాగా తోస్తున్నట్టు కనిపించింది. టేబిల్ మీదవున్న కాలెండర్ అతన్ని చూసి వెక్కిరిస్తున్నట్టు నవ్వింది. టేబిల్ ప్రక్కనే ముక్కలు ముక్కలుగా పడిపోయిన ఉత్తరం అతని కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూసింది. [illegible] చేతులూ గజ గజా వణుకుతూ వుంటే ఒక్కొక్క ముక్కనే పైకి ఎత్తాడు. ఒక్కొక్క ముక్క తన చేతుల్లో ఒక్కొక్క స్త్రీ రూపాన్ని ధరించి వికారంగా నవ్వుతున్నాయ్. లైటర్ వెలిగించాడు. దానిలో గాస్ అయిపోయినట్టుంది కొనవూపిరితో వెలిగినట్టే మెరిసింది. ఉత్తరం ముక్కలను అంటించాడు. దాని సహాయంతోనే మిగిలిన ముక్కల్ని అంటించాడు. అవి [illegible] తన కళ్ళ ముందే పోలీసులు [illegible] భ్రమించాడు. [illegible] కిటికీలోంచి దూరంగా వార్డులో [illegible] రోదన ధ్వనించినట్టుగా వినిపిస్తూవుంది. చివాల్న లేచి కిటికీ తలుపులు మూస్తూ ఒకసారి రంగమ్మ మంచం వైపు చూశాడు. ఇంకా కొన ఊపిరితో వున్నట్టుంది. సిస్టర్ లలిత ఆమె ప్రక్కనే కూర్చుని ఏదో ఇంజక్షన్ ఇస్తూ మనిషికి ధైర్యం చెప్తూవుంది. కిటికీ రెక్కలు గట్టిగా మూసేసాడు.

డాక్టర్ సుధాకరం [illegible] అడుగులు వేస్తూ గదికున్న రెండు తలుపులూ గట్టిగా వేసేసాడు. టేబిల్ దగ్గరకు వెళ్ళి కాబినెట్ డ్రాయర్లోంచి తనకు కావలసిన ఇంజెక్షన్ ఆంప్యూల్ తీసాడు. టేబిల్ మీద సిరెంజ్ చేత్తో పట్టుకుని ఆంప్యూల్‌లోని మందును దానిలోకి ఎక్కించాడు జాగ్రత్తగా. ఇప్పుడతనిలో భయం ఏకోశానా లేదు. పాపాలకు ప్రాయశ్చిత్తంగా, ముక్తిసాధనకు రాజమార్గమూ యిదేనన్న అభిప్రాయంతో సిరెంజ్‌ని కుడిచేత్తో పట్టుకున్నాడు. ఎడం చేతి మణికట్టు పైన సిరెంజ్ నగ్న [illegible] నాగుపాములా కాటువేసింది. రట్ మని [illegible] అతన్ని చూసి వికృతంగా నవ్వుతూ టేబిల్

## ఆరోగ్య నిధి



డా॥ ఎన్. ఆంజనేయులు

### 4. మంచి కుక్కయినా....

ఈ మధ్య పదేళ్ల కుర్రాడికి 'ఒళ్లు బిగుసుకు పోయింది - ఏమిచ్చినా తాగ లేకపోతున్నాడు. గొంతు నొప్పి' అని తీసుకొచ్చారు. పరీక్ష చేసి అది రాబీస్ అని నిర్ధారణ కొచ్చాను. తల్లి దండ్రులకు అతనొక్కడే కొడుకు. 'పిచ్చి కుక్క కరిసిందా' అని అడిగా. లేద న్నారు వివరంగా అడిగాను. నాలుగు నెలల క్రితం మంచి కుక్కే కరిసిందని చెప్పారు. అది రేబీస్ వ్యాధని ఏ మందూ పని చేయదని చెప్పక తప్ప లేదు.

శాస్త్రజ్ఞులు నిర్విరామ కృషి చేస్తూ వైద్య శాస్త్రంలో మెచ్చుకోదగ్గ ప్రగతిని సాధించారు. కాని వస్తున్న అన్ని జబ్బులకూ మందు కనుక్కో లేకపోతున్నారు. మందులేని వ్యాధు లలో ముఖ్యమైనది రేబీస్. పిచ్చి కుక్క కరిస్తేనే ఈ వ్యాధి వస్తుందని చాలా మందిని భావిస్తారు. రేబీస్ క్రిములు కుక్క లాలా జలంలో వుంటాయి. మంచి కుక్కలో గూడా ఈ క్రిములు తక్కువ సంఖ్యలో వుండవచ్చు. అవి ఆ కుక్కలో ఎట్టి మార్పూ తీసుక రాకపోయినా మనిషిలో ప్రవేశిస్తే ఆ వ్యక్తికి రాబీస్ రావచ్చు. ఈ జబ్బుకు అసలు మందే లేదు. ఈ జబ్బు వచ్చిన వారందరూ ప్రాణం కోల్పోక తప్పదు. జబ్బు లక్షణాలు కనుపించిన తర్వాత ఒకి రోజు మాత్రమే బ్రతుకుతారు ఈ రోగులు. భయంకరమయిన ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు. కుక్క పిచ్చి దయినా, మంచి దయినా సరే కరిచిన వెంటనే రాబీస్ వాక్సిన్ చేయించు కోవటం, తప్పని సరి. మందు మోతాదు వయసును బట్టి వైద్యులు నిర్ణయిస్తారు. కుక్క ఏదయినా వాక్సిన్ చేయించు కోటం చాలా అవసరం. తీరా జబ్బు వచ్చాక పరుగులు తీసినా, పరితపించినా ప్రయోజనం శూన్యం.

★

## నేటి విద్యార్థులలో ....

(28 వ పేజీ తరువాయి)

కలుగజేయుటవలన, కొన్ని ఉద్యోగాలు కేవలం షెడ్యూల్డు కులాలవారికే ప్రత్యేకింప బడినందున టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ వంటి ఉద్యోగాలు ఎక్కువగా స్త్రీలకే కేటాయించుట వలన విద్యార్థులలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. మన దేశంలో సాంకేతిక నిపుణత వస్తు నాణ్యత తగ్గుటకుగల కారణం యీ ప్రత్యేక సౌకర్యాలే.

మన దేశంలో నేటి విద్యార్థుల పాఠ్యాంశాలు విద్యార్థులకు తగిన శాస్త్రవిజ్ఞానాన్ని నైతిక విలువలను మనోవికాసాన్ని పెంపొందించేవిగా గాక శాస్త్ర విజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన యీ శతాబ్దంలో మూర్ఖత్వాన్ని, నిర్లిప్తతను, మూఢ నమ్మకాలను, బూర్జువా విధానాన్ని సమర్థించు అంశాలను విద్యార్థులపై రుద్ది వారి మనో వికాసాన్ని అణచేవిధంగా ఉంటున్నాయి.

నేటి విద్యార్థులలోని అసంతృప్తిని ఇలాగే కొనసాగనిస్తే అది ఇంతింతై బ్రహ్మాండమంతై సమాజానికి చేటు చేయగలదు. కాబట్టి వెంటనే ప్రతి దేశమూ విద్యార్థుల అసంతృప్తిని పోగొట్టుటకు శాయశక్తులా ప్రయత్నించాలి.

### నివారణోపాయాలు

ఈనాటి కళాశాలలలో ప్రస్తుతము తరగతికి నూరు మొదలు నూటయాభై వరకు విద్యార్థు లున్నారు. ఈ సంఖ్యను తగ్గించి పరిగణించి పాతిక మంది విద్యార్థులనే ఉంచాలి. విద్యార్థుల మనస్సులను అర్థము చేసుకొని పాఠములు చెప్పగల సామర్థ్యము, మేధాసంపత్తిగల ఉపాధ్యాయులనే నియమించాలి ఆరుబయలు విద్యాలయాలు నిర్మించుట సృజనాత్మక, నిర్మాణాత్మకమైన విద్యను ప్రవేశపెట్టుట, విద్యార్థికీ ఉపాధ్యాయునికీ సాధ్యమైనంత దగ్గర సంబంధం నెలకొల్పుట జరగాలి.

ధనికులకు ఉద్యోగాలు తగ్గించి బీదవారికి ఉద్యోగావకాశాలు పెంచి సంతృప్తి కలిగించాలి.

తమ చదువు నిరర్థకము కాదను ఆత్మవిశ్వాసం చదువుకునే విద్యార్థులకు కలిగించాలి.

పై సూచన నన్నింటిని ప్రభుత్వం గుర్తించి సక్రమమైన విద్యా విధానమును విద్యార్థులలో నున్న అసంతృప్తిని తొలగించాలి.

★

మీదకు వొరిగిపోయింది. అతడు తలెత్తి చూస్తూ ఎదురుగా కనిపించే కిటికీ అవతల ముసలయ్య రోదనవిన్నాడు. ముసలయ్య కంఠం తారాస్థాయి నందుకుంది. సిస్టర్ తల ముఖావంగా రంగమ్మ తలమీద తెల్ల గుడ్డ కప్పేసింది.

దభాల్న గది తలుపు తెరుచుకుని కామేశ్వరి ఒకచేత్తో ప్రసూన చేతిని గట్టిగా పట్టుకుని యీడ్చుకొచ్చినట్టు గదిలోకి వచ్చింది. వాళ్లిద్దరికీ వెనగ్గాగోపి భయంభయంగా దిక్కు మొఖం వేసుకుని తన తప్పేంలేదన్నట్టూ అమ్మగారు చూపించమంటే తనే ప్రసూన యింటికి కార్‌లో తీసుకెళ్లాననీ డాక్టర్‌గారికి చెప్పాలని సంసిద్ధుడయ్యాడు.

"మీ ఆటకట్టిందండీ! ఇదుగో ప్రసూన. ఆ ఉత్తరంలోని ప్రేయసి. చూడండి - నాకొళ్లన్నాను. ఇవాళ అటో యిటో తేలి పోవాలి" అంటూ రౌద్రరూపంతో పళ్ళు పటపట కొరుకుతూ చెప్తూవుంది కామేశ్వరి.

"నన్నొదలండి. అంతా చెప్తాను. ఆ ఉత్తరాన్ని వ్రాసింది నేనే నండి. ఆ ఉత్తరంలోని అభాగ్యురాల్ని కూడా నేనేనండి మీరు నన్ను మరిచిపోయినా మీ మీద పగ సాధించాలని వేషం మార్చి నేను మీ వెంట పడ్డాను. ఇవ్వాల్టితో అన్నీ బహిర్గతమయ్యాయ్. నా పగ సాధించాను. నన్నిక వెళ్ళనివ్వండి -" అని దీర్ఘంగా నిశ్వాస వదుల్తూ పరుషంగా చెప్పింది ప్రసూన.

"వింటున్నారా! ఆవిడ మాటలు! అదేమిటలా గుడ్లప్పగించి చూస్తారు. మీ పాపాలకు ప్రాయశ్చిత్తం నా చేతుల్తో నేను చేస్తానండీ. లేవం దక్కదన్నంచి." అంటూనే టేబిల్ వద్దకు వచ్చి డాక్టర్ సుధాకరం పుష్ప సుధాకర్ రాప్ జీవంలేని కళ్లను కుడిపి కుడిపి క్రిందపడేసింది. టేబిల్ మీది సిరెంజ్ దొర్లుకుంటూ జారి, క్రిందపడి బ్రద్దలైందే గాని దానికుండే కొసదేరిన సూదిమాత్రం నాగుబాము కోరలాగా వికటాట్టహాసం చేస్తూ కామేశ్వరినీ, ప్రసూననూ వెక్కిరించింది

★

Edited, Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd. by M. Nagabhushanam, at Swatantra Art Printers, Vijayawada-4.